జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948
జ్యోతి
# శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ॥ సంపుటి:1 ॥ సంచిక: 50 ॥ శుక్రవారం ॥ 17-7-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-



17 జూలై 2026 - శుక్రవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - గ్రీష్మ ఋతువు ఆషాడ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - తె. 5:54 సూర్యాస్తమయం - సా. 6:50 తిథి తదియ ఉ. 6:28 వరకు తరువాత చవితి తె. 4:42o వరకు సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం మఖ సా. 6:36 వరకు తరువాత పూర్వ ఫల్గుని(పుబ్బ) యోగం వ్యతిపాత రా. 10:44 వరకు కరణం గరజి ఉ. 6:28 వరకు వనిజ సా. 5:36 వరకు వర్జ్యం ఉ. 7:13 నుండి ఉ. 8:44 వరకు దుర్ముహూర్తం ఉ. 8:29 నుండి ఉ. 9:21 వరకు మ. 12:48 నుండి మ. 1:39 వరకు రాహుకాలం ఉ. 10:45 నుండి మ. 12:22 వరకు యమగండం మ. 3:36 నుండి సా. 5:13 వరకు గుళికాకాలం ఉ. 7:31 నుండి ఉ. 9:08 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:18 నుండి తె. 5:06 వరకు అమృత ఘడియలు సా. 4:18 నుండి సా. 5:49 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:56 నుండి మ. 12:48 వరకు గమనిక: "o" అనగా మరుసటి రోజున



# గోదావరి జలాల్లో ప్రతి బొట్టూ.... సద్వినియోగం!

- చివరి ఆయకట్టుకూ సాగునీరు: డిప్యూటీ సీఎం భట్టి
- రీడిజైన్ పేరుతో కేసీఆర్ సర్కార్ భారీ అవినీతి
- రూ.3 వేల కోట్ల ప్రాజెక్టు రూ.24 వేల కోట్లకు పెంపు
- లోపాలు సరిదిద్ది, గడువులోగా పూర్తి చేస్తాం
- రూపాయి వృథా కానివ్వం.. రైతుల కల సాకారం

గోదావరి నదిలో లభ్యమయ్యే ప్రతి చుక్క నీటిని వినియో గించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టును మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 16 :**

గోదావరి జలాలను గురుత్వాకర్షణ, ఎత్తిపోతల విధానాల ద్వారా గరిష్ఠంగా వినియోగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పనిచేస్తోందని (మిగతా 2వ పేజీలో)



# గోల్కొండలో బోనాల వైభవం

**తొలి బోనం సమర్పించిన మంత్రులు**

**అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ**

**సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థన**

గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో రాష్ట్రంలో ఆషాఢ బోనాల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో మంత్రులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనల మధ్య మంత్రులు తొలి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. - హైదరాబాద్, జూలై 16





## రాహుల్‌తో కాంగ్రెస్ అగ్రనేతల సమీక్ష

**రాజకీయ పరిస్థితులపై చర్చ**

**పార్టీ బలోపేతంపై మంతనం**

**న్యూఢిల్లీ, జూలై 16 :**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో న్యూఢిల్లీలోని 10 జనపథ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సమావేశమయ్యారు. పార్టీ సంస్థాగత వ్యవహారాలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణాన్ని మరింత (మిగతా 2వ పేజీలో)



## బొగ్గుపై సమీక్ష

- ఉత్పత్తి పెంపుపై దృష్టి
- ఇంధన భద్రతకు వ్యూహాలు
- కేంద్ర మంత్రి కీలక సమావేశం

**న్యూఢిల్లీ, జూలై 16 :**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి న్యూఢిల్లీలో బొగ్గు రంగ పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర సహాయ మంత్రి సతీశ్ దూబే, బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో కలిసి బొగ్గు ఉత్పత్తి, సరఫరా, కీలక కార్యక్రమాల అమలును సమీక్షించారు. (మిగతా 2వ పేజీలో)

## మేడారం అభివృద్ధి పనుల సమీక్ష

- పనులు వేగంగా పూర్తి చేయాలి
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు
- మంత్రి సీతక్క ఆదేశాలు

**ములుగు, జూలై 16 :**

రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావుతో కలిసి మేడారం హరిత హోటల్‌లో మేడారం అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష (మిగతా 2వ పేజీలో)





## నెలరోజులు ఎర్రకోట మూసివేత

**స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు**

**భద్రతకు అత్యంత ప్రాధాన్యం**

**న్యూఢిల్లీ, జూలై 16 :**

దేశ రాజధానిలోని చారిత్రాత్మక ఎర్రకోటను నెల రోజుల పాటు సాధారణ సందర్శకులకు మూసివేస్తూ భారత పురావస్తు శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. జూలై 16 నుంచి ఆగస్టు 15 వరకు ఎర్రకోటలోకి పర్యాటకుల ప్రవేశాన్ని (మిగతా 2వ పేజీలో)

## బోనాల భద్రతపై సమీక్ష

**జగదాంబికకు సజ్జనార్ ప్రత్యేక పూజలు**

**భక్తుల భద్రతే తొలి కర్తవ్యం**

**ఉత్సవ ఏర్పాట్లపై ఆరా**

2





# ఢిల్లీలో జగన్నాథ రథయాత్ర దర్శనం

**రాజ్‌నాథ్ సింగ్‌కు దక్కిన అవకాశం.. భక్తుల్లో కలిసే దైవమని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ, జూలై 16 :**

మహాప్రభు శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన రథయాత్రలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ పవిత్ర సందర్భంలో స్వామివారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, జగన్నాథ రథయాత్ర అత్యంత విశిష్ట మైన, ఆధ్యాత్మిక ప్రాధాన్యం (మిగతా 2వ పేజీలో)

# నేటి రాశి ఫలాలు

మేషం : ప్రారంభించిన పని పూర్తయ్యే వరకు పట్టుదల వదలకండి. ఆర్థికంగా, సామాజికంగా మంచి ఫలితాలు ఉంటాయి. సమాజంలో పేరుప్రతిష్టలు సంపాదిస్తారు. నమ్మించి మోసం చేసేవారు ఉంటారు జాగ్రత్త వహించండి. ఈశ్వర సందర్శనం శుభప్రదం.

వృషభం : వ్యాపారంలో అనుకూల ఫలితాలు ఉన్నాయి. ఒక వ్యవహారంలో డబ్బు చేతికి అందుతుంది. కొత్త వస్తువులు కొంటారు. ఆస్తిని వృద్ధి చేసే క్రమంలో సఫలీకృతులు అవుతారు. తోటివారితో సంతోషంగా గడుపుతారు. ఉద్యోగంలో శ్రమ పెరగకుండా చూసుకుంటే కాలం అనుకూలంగా ముందుకు వెళ్తుంది. సూర్య ధ్యానం శుభప్రదం.

మిథునం : అనుకూల ఫలితాలు ఉన్నాయి. ప్రారంభించిన పనిలో పురోగతి ఉంటుంది. కీలక వ్యవహారాల్లో అనుకూల ఫలితాలు ఉంటాయి. లాభదాయక ఫలితాలు ఉంటాయి. ఉత్సాహం తగ్గకుండా చూసుకోవాలి. శని ధ్యానశ్లోకం చదివితే మంచిది.

కర్కాటకం : మధ్యమ ఫలితాలు ఉంటాయి. మీ మీ రంగాలలో అనుభవజ్ఞుల సహకారంతో పనులను పూర్తి చేస్తారు. మీ బుద్ధిబలంతో తీసుకునే నిర్ణయాలు శక్తిని ఇస్తాయి. ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. నవగ్రహ ధ్యానం శుభప్రదం.

సింహం : శ్రమతో కూడిన ఫలితాలు ఉంటాయి. ఉద్యోగ,వ్యాపారాలలో ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేసుకోవడం ద్వారా లక్ష్యసిద్ధి ఉంటుంది. బంధుమిత్రుల సహకారం ఉంటుంది. ఆర్థికంగా బలపడతారు. విష్ణు సందర్శనం ఉత్తమం.

కన్య : దైవబలం ఉంది. ఉద్యోగ,వ్యాపారాల్లో ముందుచూపుతో వ్యవహరించాలి. స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం లాభిస్తుంది. 'ధైర్యే సాహసే లక్ష్మీ' అనే వాక్యాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగండి, మంచి లాభాలు ఉంటాయి. సూర్య ధ్యానం శుభప్రదం.

తుల : ఉద్యోగంలో పై అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. వ్యాపారంలో ఏ పని ప్రారంభించినా ఇట్టే పూర్తవుతుంది. మానసికంగా దృఢంగా ఉంటారు. ఆదాయానికి తగిన వ్యయం ఉంటుంది కాబట్టి పొదుపు సూత్రాన్ని పాటించాలి. సూర్య అష్టోత్తరం చదువుకోవడం శుభప్రదం.

వృశ్చికం : గ్రహబలం చాలా బాగుంది. ఉద్యోగంలో అనుకూల ఫలితాలు వస్తాయి. వ్యాపారంలో లాభదాయకంగా ఉంటుంది. ప్రారంభించిన పనిలో మంచి ఫలితాలను అందుకుంటారు. బుద్ధిబలం బాగా పనిచేస్తుంది. మనోధైర్యంతో తీసుకునే నిర్ణయాలు ఫలిస్తాయి. ఈశ్వర సందర్శనం ఉత్తమం.

ధనుస్సు : ఉద్యోగంలో మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. ముఖ్యమైన విషయాలకు సంబంధించి పెద్దలను కలుస్తారు, నిర్ణయం మీకు అనుకూలంగా వస్తుంది. ఆర్థిక విషయాలు శుభప్రదంగా ఉన్నాయి. విష్ణు ఆరాధన ద్వారా శుభఫలితాలు కలుగుతాయి.

మకరం : గురుబలం రక్షిస్తోంది. దైవానుగ్రహంతో పనులు పూర్తవుతాయి. స్వల్పప్రయత్నంతో ఉద్యోగంలో మంచి ఫలితాలను అందుకుంటారు. ఒక శుభవార్త మీ ఇంట్లో సంతోషాన్ని నింపుతుంది. శ్రీమహాలక్ష్మి సందర్శనం శుభప్రదం.

కుంభం : మిశ్రమ కాలం నడుస్తోంది. గ్రహబలం తక్కువగా ఉన్న సమయంలో ప్రయత్నం ఎక్కువగా ఉండాలి. శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా ముందుకు సాగండి, సత్ఫలితాలు వస్తాయి. పట్టుదలతో వ్యవహరించి పనులను పూర్తిచేస్తారు. శ్రీరామ సందర్శనం మరింత మేలు చేస్తుంది.

మీనం : ఉద్యోగంలో ఉత్సాహంగా ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయి. ఆర్థికపరమైన విషయాల్లో ముందుచూపు అవసరం. ఒక సంఘటన మీ మనోబలాన్ని పెంచుతుంది. ఇష్టదైవారాధన శుభప్రదం.



# గోల్కొండలో బోనాల వైభవం

హైదరాబాద్, జూలై 16 : అనంతరం భక్తుల మొక్కులు తీర్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు పొందారు. కళాకారుల అభ్యర్థన మేరకు మంత్రి కొండా సురేఖ ఈరగోల చేతబట్టి వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో సాగింది. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాఢ బోనాల ఉత్సవాల పుస్తకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. అలాగే గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.11 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. ఆలయ అభివృద్ధితో పాటు ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జగదాంబిక అమ్మవారి కరుణతో ఎల్‌నినో ప్రభావం తగ్గి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా పెద్ద దేవాలయాలతో పాటు చిన్న ఆలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టుకు నీరే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇటీవల దేవాదుల ఎత్తిపోతల పథకంలోని సమ్మక్క బ్యారేజీ వద్ద అన్ని పంపులను ప్రారంభించి 12 జిల్లాలు, 17 నియోజకవర్గాల పరిధిలోని 22 జలాశయాలను నింపే కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించినట్లు గుర్తుచేశారు. అదే తరహాలో సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని అధికారులకు క్షేత్రస్థాయిలోనే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రూపకల్పన చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు ప్రారంభించారని భట్టి విక్రమార్క వివరించారు. అప్పట్లో రూ.3,505 కోట్ల అంచనా వ్యయంతో ఈ రెండు ప్రాజెక్టులు చేపట్టగా, రాష్ట్ర విభజనకు ముందు దాదాపు రూ.2,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అనంతరం గత ప్రభుత్వం ప్రాజెక్టులను పునర్ రూపకల్పన చేయడంతో వ్యయం రూ.24 వేల కోట్లకు చేరిందని, వేల కోట్ల రూపాయల అదనపు భారం ప్రజలపై పడిందని ఆరోపించారు. పూర్వ ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రాజెక్టు వ్యయం భారీగా పెరిగినా, ఇప్పటికే ప్రజాధనం ఖర్చు కావడంతో పనులను నిలిపివేయడం సమంజసం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అందుకే ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు నీరందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పంపిణీ కాలువలు, జలాశయ సామర్థ్యం వంటి లోపాలను సరిదిద్దుతూ పనులను శాస్త్రీయంగా ముందుకు తీసుకెళ్తున్నట్లు వివరించారు. రాజీవ్ కాలువను సాగర్ కాలువతో అనుసంధానం చేయడం, వైరా, పాలేరు జలాశయాలను లింక్ కాలువలు, సొరంగాల ద్వారా నింపడం, సత్తుపల్లి వరకు నీరు చేరేలా పనులను వేగవంతం చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తయ్యేలా నెలవారీ కార్యాచరణ రూపొందించి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రూపాయి ప్రజాధనమేనని, ఒక్క రూపాయి కూడా వృథా కాకుండా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి చివరి ప్రాంతంలో ఉన్న ఈ ప్రాజెక్టు ద్వారా సాధ్యమైనంత ఎక్కువ నీటిని వినియోగించి జిల్లాలోని రైతుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ప్రజల అవసరాలు, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొంటూ, సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# బొగ్గు రంగంపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో దేశవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా, పంపిణీ వ్యవస్థల పురోగతిపై అధికారులు మంత్రికి వివరించారు. బొగ్గు రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, లక్ష్యాల సాధనపై దృష్టి సారించారు. బొగ్గు గనుల్లో కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, ఉత్పాదకతను మెరుగుపరచడం, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని విస్తరించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను మరింత సమర్థవంతంగా మార్చేందుకు అవసరమైన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. దేశంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. స్థిరమైన, విశ్వసనీయ ఇంధన సరఫరా కోసం దీర్ఘకాలిక ప్రణాళికలను వేగవంతం చేయాలని సూచించారు. బొగ్గు రంగంలో కొనసాగుతున్న కీలక కార్యక్రమాల అమలు, ఉత్పత్తి లక్ష్యాలు, సరఫరా వ్యవస్థల సామర్థ్యంపై కూడా సమావేశంలో సమగ్రంగా చర్చించారు. వివిధ ప్రాజెక్టుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దేశ ఇంధన భద్రతను మరింత పటిష్ఠం చేయడంలో బొగ్గు రంగం కీలక పాత్ర పోషిస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, సామర్థ్యాన్ని పెంచుతూ దేశ అభివృద్ధికి బొగ్గు రంగం మరింత దోహదపడేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# మేడారం అభివృద్ధి పనుల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని పనులను వేగవంతం చేయాలని, ఎలాంటి జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మేడారంకు వచ్చే భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు మెరుగ్గా అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. చేపట్టిన పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా అధికారులు, స్థానిక సర్పంచ్, పూజారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మేడారంను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సమావేశంలో పేర్కొన్నారు. భక్తులకు అన్ని విధాలా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క సూచించారు.

# నెలరోజులు ఎర్రకోట మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, భద్రతా చర్యల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట ప్రధాన వేదికగా ఉండటంతో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం అనుమతిపత్రాలు ఉన్న అధికారులు, సిబ్బంది, ఏర్పాట్లలో పాల్గొనే వారికి మాత్రమే లోనికి అనుమతి ఇస్తున్నారు. సాధారణ ప్రజలు, పర్యాటకుల ప్రవేశంపై పూర్తి నిషేధం అమలు చేస్తున్నారు. ప్రతి ఏడాది ఆగస్టు 15న దేశ ప్రధానమంత్రి ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి ప్రత్యేక అతిథులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, రక్షణ దళాల ప్రతినిధులు హాజరవుతారు. దీంతో భద్రతా ఏర్పాట్లను ముందుగానే ప్రారంభించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. వేలాది మంది భద్రతా సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఎర్రకోట పరిసర ప్రాంతాల్లో భద్రతా తనిఖీలు, పర్యవేక్షణ చర్యలను మరింత ముమ్మరం చేశారు. ఎర్రకోట మూసివేత కారణంగా ఈ కాలంలో పర్యాటకులు ప్రత్యామ్నాయ చారిత్రక ప్రాంతాలను సందర్శించాలని అధికారులు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం ఆగస్టు 16 నుంచి ఎర్రకోటను తిరిగి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు సహకరించాలని భారత పురావస్తు శాఖ విజ్ఞప్తి చేసింది. భద్రతా కారణాల రీత్యా తీసుకున్న ఈ నిర్ణయాన్ని అందరూ గౌరవించి సహకరించాలని అధికారులు కోరారు.

## వ్యూహాత్మక మౌలిక సదుపాయాల సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని ఈ సదస్సు పునరుద్ఘాటించిందని ఆయన తెలిపారు. దేశ భద్రత, అభివృద్ధికి అవసరమైన వ్యూహాత్మక మౌలిక సదుపాయాల నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. సదస్సులో జరిగిన చర్చలు, భాగస్వామ్యాలు దేశ సామర్థ్యాలను మరింత పెంచేందుకు దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాల నిర్మాణంలో నాణ్యత, వేగం, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర రక్షణ మంత్రి సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి జాతీయ భద్రతను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సదస్సులో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రదానం చేసిన అవార్డులను ప్రస్తావిస్తూ విజేతలందరికీ రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. వారి అంకితభావం, కృషి దేశ నిర్మాణంలో ఆదర్శప్రాయమని కొనియాడారు. సరిహద్దు రహదారుల సంస్థ దేశానికి బలమైన, సురక్షితమైన, స్వావలంబన కలిగిన మౌలిక వసతులను నిర్మించే దిశగా విశేష సేవలు అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## అగ్రనేతల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

పటిష్ఠం చేసే అంశాలపై విస్తృతంగా మంతనాలు జరిగాయి. దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించినట్లు సమాచారం. ప్రజలతో మరింత చేరువయ్యే కార్యాచరణపై కూడా అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సమావేశంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా, కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పాల్గొన్నారు. పార్టీకి సంబంధించిన పలు వ్యూహాత్మక అంశాలపై వారు రాహుల్ గాంధీతో చర్చించారు. రాష్ట్రాల వారీగా పార్టీ పరిస్థితి, సంస్థాగత బలోపేతం, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలపై కూడా సమావేశంలో సమీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. భవిష్యత్ కార్యక్రమాల అమలుపై నాయకులు పరస్పరం సూచనలు చేసుకున్నారు.

## ఢిల్లీలో జగన్నాథ రథయాత్ర దర్శనం

(మొదటి పేజీ తరువాయి)

కలిగిన పండుగ అని పేర్కొన్నారు. ఈ పర్వదినాన భగవంతుడు స్వయంగా ఆలయం నుంచి బయటకు వచ్చి భక్తుల మధ్య సంచరించడం ఈ ఉత్సవానికి ప్రత్యేకత అని అన్నారు. భక్తులపై భగవంతుడికి ఉన్న అపారమైన ప్రేమకు ఈ రథయాత్ర ప్రత్యక్ష నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. దేవుడు స్వయంగా ప్రజల వద్దకు రావడం వంటి సంప్రదాయం ప్రపంచంలోని ఇతర సంస్కృతుల్లో అరుదుగా కనిపిస్తుందని పేర్కొన్నారు. జగన్నాథ స్వామి రథయాత్ర భక్తి, విశ్వాసం, సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ మహోత్సవం దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

## బోనాల భద్రతపై సమీక్ష

హైదరాబాద్, జూలై 16 : గోల్కొండ ఆషాఢ మాస బోనాల సందర్భంగా పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ జగదాంబిక మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు విజయవంతంగా జరగాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. భక్తుల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తుల భద్రతే తమ కర్తవ్యమని సజ్జనార్ పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.


# శ్వేత
## సంపాదకీయం

శుక్రవారం 17-7-2026

# దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు!

మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శతృవులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ

నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.



# వీజీఎఫ్ విప్లవంపై సీఎం చంద్రబాబు దృష్టి

**త్వరలోనే 'పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'కు రూపకల్పన**

**పీపీపీ విధానంలో రూ.1.23 లక్షల కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు**

**ఆదాయ మార్గాలను పెంచుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం**

అమరావతి, జూలై 16: రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానమే కీలకమని, భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్)తో కూడిన ప్రాజెక్టులు విప్లవాత్మక మార్పులు తేనున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పీపీపీ ప్రాజెక్టులు, ప్రభుత్వ వ్యయంపై గురువారం ఆయన సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, త్వరలోనే 'ఆంధ్రప్రదేశ్ పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'ను కేబినెట్ ముందుకు తీసుకురావాలని, దీనికి సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టును ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా, నిరంతరాయంగా సాగే సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని సూచించారు.

**పురోగతిలో రూ.1.23 లక్షల కోట్ల ప్రాజెక్టులు**

ప్రస్తుతం రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, పర్యాటకం సహా వివిధ రంగాలలో రూ. 1,23,229 కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు పీపీపీ విధానంలో పురోగతిలో ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ కింద ఏపీలో చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణ విధానాన్ని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని, ఈ ప్రాజెక్టులకు రూ. 1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని తెలిపారు. దీనితో పాటు విజయవాడ, తిరుపతిలలో ఏర్పాటు చేసిన వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు కేంద్ర ప్రభుత్వం రూ. 178 కోట్ల వీజీఎఫ్ అందిస్తోందని అధికారులు ఈ సమావేశంలో పేర్కొన్నారు.

నిరుపయోగ ఆస్తులను అవకాశాలుగా మార్చుకోవాలి

ప్రభుత్వం వద్ద నిరుపయోగంగా ఉన్న ఆస్తులను సరికొత్త అవకాశాలుగా మార్చుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని బస్టాండ్ల వద్ద ఉన్న ఖాళీ భూములను వాణిజ్యపరంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు వీలుగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఫైనాన్షియల్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలన్నారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టులలో స్థానిక మత్స్యకారులను భాగస్వాములను చేసి వారికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చాలని, రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే బలహీన వర్గాల విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు, రెసిడెన్షియల్ హాస్టళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# క్రీడల అభివృద్ధికి పెద్దపీట

**క్రీడాకారులకు బహుమతులు, ప్రభుత్వ ఉద్యోగాలు**

**తెలంగాణకు ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ, యూనివర్సిటీ ఏర్పాటు**

**అంతర్జాతీయ ప్రమాణాలతో గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధి**

**టీజీ-20 క్రికెట్ విజేత ఈ-ఛాంపియన్స్ కు బహుమతుల అందజేత**

**క్రీడాకారుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి, పుల్లెల గోపీచంద్**

హైదరాబాద్, జూలై 16: తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగ అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి క్యాష్ రివార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. ఇటీవల విజయవంతంగా జరిగిన సీజన్-1 టీజీ-20 క్రికెట్ లీగ్‌లో విజేతగా నిలిచిన హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు సభ్యులు ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను అభినందించిన ముఖ్యమంత్రి, వారికి నగదు బహుమతుల చెక్కులను అందజేశారు.

**క్రీడా రంగానికి కొత్త ఊపు**

క్రీడాకారులతో జరిగిన ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడా రంగంపై రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విజన్ ఉందన్నారు. క్రీడలకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణకు ఒక ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని, అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలకు హైదరాబాద్ వేదికగా నిలిచిందని గుర్తుచేసిన ఆయన, రాబోయే రోజుల్లో గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని వెల్లడించారు.

**గ్రామీణ ప్రతిభకు టీజీ20 ఒక వేదిక**

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు టీజీ20 క్రికెట్ లీగ్ ఒక అద్భుతమైన అవకాశంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ లీగ్‌లో అద్భుత ప్రదర్శనతో విజయం సాధించిన హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు సభ్యులందరినీ ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భవిష్యత్తులో వీరంతా దేశ ప్రతిష్ఠను ప్రపంచవ్యాప్తంగా పెంచే అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏ రంగంలోనైనా రాణించాలంటే కచ్చితమైన ఏకాగ్రత అవసరని, మనం ఎంచుకున్న రంగంపై గౌరవం, అమితమైన ఆసక్తి ఉండాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలం అని క్రీడాకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఈనాడు సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ పాల్గొన్నారు.



# కరెంట్ ఇవ్వరు.. ట్యాక్స్ వేస్తారా?

**ఇంజినీర్లను బెదిరించడం మానుకోవాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్**

హైదరాబాద్, జూలై 16: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కరెంట్ ఇవ్వకపోగా, ఇప్పుడు వారి భూములపై ట్యాక్స్ వేసేందుకు సిద్ధమవుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీరుపై ధ్వజమెత్తారు. మేడిగడ్డ వద్ద నీళ్లు ఎత్తొచ్చని సలహా ఇచ్చిన రిటైర్డ్ ఇంజినీర్లను జైల్లో పెడతామని, బెల్ట్ తో కొడతామని ప్రభుత్వం రాజకీయాలు చేయడం మానుకోవాలని హరీశ్ హితవు పలికారు. రైతులకు నీళ్లు అడిగితే రక్తం పారిస్తామంటున్నారని, రెండు పంటలకు ఇస్తామన్న బోనస్ ను కూడా పూర్తిగా ఎగ్గొట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కోతలు, వాతలు తప్ప ఏమీ లేవని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో తగినంత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్నప్పటికీ, బొగ్గు కొరతతో ప్లాంట్లు ఆగిపోయాయని, 7180 మెగావాట్ల సామర్థ్యానికి గాను కేవలం 3100 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ఎల్ నినో వస్తుందని ముందే తెలిసినా ప్రభుత్వం వద్ద ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే విద్యుత్ కోసం రైతులు ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. కమీషన్ల కోసమే గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారని ఆరోపించారు. వెంటనే ప్లాంట్లకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని, రైతులకు నాణ్యమైన కరెంట్ అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అనుమతుల్లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ

**సూర్యాపేట, జూలై 16**

జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై వెంటనే దాడులు నిర్వహించి సీజ్ చేయడంతో పాటు యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, విధుల్లో నిర్లక్ష్యం రుజువైతే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)తో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో అనుమతులు లేని పాఠశాలలు బహిరంగంగానే నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న యాజమా న్యాలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం విచారించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తమ పర్యవేక్షణ బాధ్యతలను విస్మరించారా, లేక అక్రమాలకు అండగా నిలుస్తున్నారా అనే అంశాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని కోరారు. జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలపై వరుసగా ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. డీఈఓ విధుల నిర్వహణ, అక్రమ విద్యాసంస్థలపై తీసుకున్న చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో విధుల పట్ల నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం లేదా అక్రమాలకు సహకరించినట్లు తేలితే డీఈఓతో పాటు సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రతి విద్యాసంస్థపై తక్షణమే దాడులు నిర్వహించి సీజ్ చేయాలని, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును, తల్లిదండ్రులను మోసం చేసే విద్యా వ్యాపార సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు, రాస్తారోకోలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు బన్నీ, అరుణ్, పవన్, కళ్యాణ్, సాయి, మహేష్, శ్రీధర్, రవి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు మట్టి కుండలనే వినియోగించండి: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 16**

ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా భక్తులు సంప్రదాయ మట్టి కుండల్లోనే బోనం సమర్పించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు తెలంగాణ కుమ్మరి వృత్తిదారులకు అండగా నిలవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీ జగదీశ్ ఆలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సంప్రదాయాలను పరిరక్షించు కుంటూనే పర్యావరణ హిత విధానాలను అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గణనీయమైన నిధులను కేటాయించిందన్నారు. ప్లేగు వ్యాధి వ్యాప్తి సమయంలో ప్రజలు అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా ఈ సంప్రదాయం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. భక్తులు స్థానిక కుమ్మరి కళాకారులు తయారు చేసిన మట్టి కుండల్లోనే బోనం సమర్పించి వారి జీవనోపాధికి తోడ్పడాలని ఆమె కోరారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## లేని భూమిని ఉన్నట్లుగా చూపించి మోసం చేసిన నిందితుడి అరెస్ట్

**సూర్యాపేట, జూలై 16**



ఇతరులకు చెందిన భూమిని తనదిగా చూపిస్తూ ప్లాట్లు విక్రయిస్తానని చెప్పి అమాయకుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన నిందితుడిని చివ్వెంల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ వివరాలను సూర్యాపేట రూరల్ సర్కిల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ జి. రాజశేఖర్ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం.. అయిలాపురం గ్రామ శివారులోని భూమిని ప్లాట్లుగా విక్రయిస్తానని నమ్మబలికి, కోడదల వెంకన్న, కోడదల కనకయ్యల నుంచి భారీ మొత్తంలో నగదు తీసుకున్న కాసర్ల సురేందర్ రెడ్డి అనంతరం భూమిని రిజిస్ట్రేషన్ చేయలేదు. దీంతో బాధితుడు కోడదల వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు చివ్వెంల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ విచారణలో సంబంధిత భూమి కాసర్ల సురేందర్ రెడ్డికి చెందినది కాదని, ఇతరుల భూమిని తనదిగా చూపించి పలువురిని మోసం చేసినట్లు తేలిందని సీఐ తెలిపారు. నిందితుడు వ్యవస్థీకృతంగా భూ మోసాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు పేర్కొన్నారు.

దర్యాప్తులో సేకరించిన ఆధారాల మేరకు నిందితుడు కాసర్ల సురేందర్ రెడ్డిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి భూముల కొనుగోలు, విక్రయాల సమయంలో సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, యాజమాన్య హక్కులను రెవెన్యూ అధికారుల ద్వారా ధృవీకరించుకున్న తర్వాతే లావాదేవీలు జరపాలని పోలీసులు సూచించారు. ఇదే తరహాలో నిందితుడి చేత మోసపోయిన వారు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సీఐ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. "చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను మోసం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు" అని సీఐ రాజశేఖర్ హెచ్చరించారు.

# కరీంనగర్‌లో భక్తిశ్రద్ధలతో జగన్నాథ రథయాత్ర

**కరీంనగర్, జూలై 16**







కరీంనగర్ నగరంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం భక్తుల వెల్లువ మధ్య అత్యంత వైభవంగా జరిగింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వేలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మహాశక్తి దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన రథయాత్ర నగర ప్రధాన వీధుల గుండా వైభవంగా సాగింది. ఈ సందర్భంగా జగన్నాథుడి కీర్తనలు, భజనలు, కోలాటాలు, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శనలు, విద్యార్థుల నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నగర వీధులన్నీ భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా డాక్టర్ నరహరి ప్రభూజీ మాట్లాడుతూ, కరీంనగర్ ప్రజలు రథయాత్రకు అపూర్వ స్పందన ఇవ్వడం ఆనందదాయకమని అన్నారు. రథయాత్రలో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ కె. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి స్వీకరించారు. నగర పోలీసు కమిషనర్ గౌస్ ఆలమ్ కూడా యాత్రలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఇస్కాన్ కరీంనగర్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కమిటీ అధ్యక్షుడు కన్న కృష్ణ, డాక్టర్ ఎల్. రాజభాస్కర్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేశం, రాళ్లబండి గోపాల్ రెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. వైశ్య భవన్ వద్ద రథయాత్ర ముగిసిన అనంతరం ప్రవచనాలు, సంకీర్తనలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 1008 ప్రసాదాలను జగన్నాథ స్వామివారికి నైవేద్యంగా సమర్పించి, భక్తులకు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# మట్టపల్లి క్షేత్ర అభివృద్ధికి రూ.13 కోట్లు

**హైదరాబాద్, జూలై 16**





సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిసరాల్లో పర్యాటక అభివృద్ధి పనుల కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.13 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మఠంపల్లి మండలంలోని ఈ ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రంలో పర్యాటక సౌకర్యాల విస్తరణ, బోటింగ్ కార్యకలాపాల అభివృద్ధి, సందర్శకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ఈ నిధులు వినియోగించనున్నారు. ఈ నిధుల మంజూరుకు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు సమాచారం. మట్టపల్లి క్షేత్రాన్ని రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పలుమార్లు చర్చించి ప్రతిపాదనకు ఆమోదం లభించేలా కృషి చేసినట్లు వెల్లడైంది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి మేరకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు క్షేత్రాన్ని పరిశీలించి రూ.13 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించారు. వాటిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆధునిక పర్యాటక సదుపాయాలు, భక్తులకు మెరుగైన వసతులు, బోటింగ్ సౌకర్యాలు, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాంతాల సమతుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మట్టపల్లి క్షేత్ర అభివృద్ధికి పరిపాలనా అనుమతి లభించడం పట్ల స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్యవైశ్య సంఘంలో విభేదాలు సామరస్యంగా పరిష్కరించాలి

**సూర్యాపేట, జూలై 16**



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘంలో పదవుల వ్యవహారాన్ని బహిరంగ వివాదంగా మార్చి సంఘం ప్రతిష్ఠను దెబ్బతీయకుండా, ఆర్యవైశ్య పెద్దల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని సంఘం నాయకులు కలకోట లక్ష్మయ్య, కుక్కడపు శ్రీనివాస్ కోరారు.

శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పట్టణ ఆర్యవైశ్య కౌన్సిల్ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి పోటీ ఉన్నందున ఆ పదవిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని, అలాంటప్పుడు రాచర్ల కమలాకర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. ఇప్పటికే కమలాకర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేర్కొంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ఇంకా మూడు రోజుల సమయం ఉన్నందున ఈ అంశంపై తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, పెద్దల సమక్షంలో సమస్యను పరిష్కరించాలని సూచించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు బేలిదే శ్రీనివాస్ ఎన్నికల్లో తనకు ఓటు వేయని వారిని ప్రశ్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వైఖరిని విడిచిపెట్టి అందరినీ సమానంగా చూడాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం నాయకుడు మీలా వంశీ మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గత 11 సంవత్సరాలుగా అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ సూర్యాపేట పట్టణ సంఘ అభివృద్ధికి తగిన సహకారం అందించలేదని ఆరోపించారు. సభ్యత్వ నమోదు రుసుములో 50 శాతం పట్టణ సంఘానికి రావాల్సి ఉండగా గత 12 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా అందలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేద ఆర్యవైశ్య విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రూ.1 కోటి డిపాజిట్ చేశారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత అందులో సూర్యాపేట వాటాగా రూ.40 లక్షలు రావాల్సి ఉందని తెలిపారు. ఆ నిధులపై వడ్డీ రూపంలో మరో రూ.60 లక్షల వరకు వచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిపై లెక్కలు వెల్లడించలేదని ఆరోపించారు. ఆ నిధుల్లో సుమారు రూ.7 లక్షలు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘానికి రావాల్సి ఉందని, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యే అమరవాది లక్ష్మీనారాయణ ఆ నిధులను తీసుకొచ్చి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వంగవీటి రమేష్, కొండ కరుణాకర్, మంచాల శ్రీనివాస్, పల్లెర్ల ప్రసాద్, తవిడిశెట్టి కృష్ణకుమార్, పసుమర్తి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


# డ్రగ్స్‌కు దూరంగా ఉండి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలి: ఎస్ఐ హనుమ

**హుజూర్‌నగర్, జూలై 16**




యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వారి భవిష్యత్తును కాపాడేందుకు హుజూర్‌నగర్ పోలీసులు గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనుమ మాట్లాడుతూ నేటి యువతే దేశ భవిష్యత్తని, విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. సరదా కోసం అలవాటు చేసుకునే మాదకద్రవ్యాలు జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడితే శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవితం దెబ్బతింటుందని, చట్టపరంగా కూడా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కళాశాల పరిసరాల్లో లేదా ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వామి కావాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోపణలు రుజువైతే అధ్యక్ష పదవికి రాజీనామా: శ్రీనివాస్



**సూర్యాపేట, జూలై 16**

తనపై జిల్లా యువజన అధ్యక్షుడు బొమ్మిడి అశోక్ చేసిన ఆరోపణలను రుజువు చేస్తే వెంటనే పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని సంఘం పట్టణ అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ ప్రకటించారు. గురువారం సూర్యాపేటలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గెలుపు కోసం కృషి చేసిన వారికి పదవులు ఇస్తానని తాను ఎప్పుడూ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. యువజన అధ్యక్షుడిగా బొమ్మిడి అశోక్ ఆర్యవైశ్య సమాజానికి చేసిన సేవలను వివరించాలని ప్రశ్నించారు. తాను అధ్యక్ష పదవిలోకి రాకముందే సమాజ సేవలో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధా రమని పేర్కొంటూ, బొమ్మిడి అశోక్ బహిరం గంగా క్షమాపణ చెప్పాలని, లేదంటే న్యాయప రమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు మాట్లాడు తూ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రూ.10 లక్షలు తీసుకున్నారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండించారు. సంఘానికి సంబంధించిన ప్రతి రూపాయి లావాదేవీ సభ్యుల సమక్షంలోనే పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యాపారా లను పక్కనబెట్టి సమాజ సేవ చేస్తున్న వ్యక్తిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘంలో పదవుల కేటాయింపు సభ్యులందరి సమ క్షంలోనే జరుగుతుందని, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని రద్దు చేసినట్లు ఎప్పుడూ ప్రకటించలేదని స్పష్టం చేశారు. ఆ పదవిపై తుది నిర్ణయం త్వరలో తీసుకుంటా మని వెల్లడించారు. సంఘ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఎవరూ వ్యాఖ్యలు చేయవద్దని సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిక్కుమళ్ల కృష్ణ, ఉప్పల సత్యనా రాయణ, రాచకొండ శ్రీనివాస్, ఉప్పల శ్రవణ్ కుమార్, మిట్టపల్లి రమేష్, బొల్లం సురేష్, తోట లక్ష్మీనర్సయ్య, బచ్చు జగన్మోహన రావు, చల్లా సత్యనారాయణ, గుడిపాటి రమేష్ తదిత రులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం

**సూర్యాపేట, జూలై 16**

సూర్యాపేట పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గోదా మురళి స్వామి అండలు గోష్టి ఆధ్వర్యంలో గురువారం రాత్రి శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ జగన్నాథ స్వామి, బలభద్రుడు, సుభద్ర అమ్మవార్లకు 11 రకాల ప్రసాదాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం దేవాలయం వెలుపల నుంచి శ్రీ జగన్నాథ స్వామి పవిత్ర రథయాత్రను వైభవంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు. రథయాత్ర సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నల్లంచక్రవర్తుల మురళీధరాచార్యులు, మాశెట్టి విజయ్‌కుమార్, గట్ల సోమయ్య, భైరూ విజయ్‌కృష్ణ, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు. మహిళా భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై రథయాత్రలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

# రాజన్నకు కాసుల అభిషేకం

**వేములవాడ, జూలై 16**

ఆషాఢ మాసం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రాజన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఓ భక్తుడు తన మొక్కు తీర్చుకునేందుకు రాజన్న స్వామికి కాసులతో అభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన ఈ విశిష్ట సేవను భక్తులు భక్తిశ్రద్ధలతో వీక్షించారు. అభిషేకం అనంతరం ప్రత్యేక హారతులు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఆషాఢ మాసం, శ్రావణ మాసం సందర్భంగా రాజన్న ఆలయానికి భక్తుల రాక మరింత పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ అధికారులు దర్శనం, ప్రసాదాల పంపిణీ, భద్రత తదితర ఏర్పాట్లు చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం తెలంగాణలో ప్రముఖ శైవక్షేత్రంగా పేరుగాంచిన పుణ్యక్షేత్రం.

# సహజ మరణంగా చిత్రీకరించిన అత్త హత్య

## కేసును ఛేదించిన తుంగతుర్తి పోలీసులు

**తుంగతుర్తి, జూలై 16**



తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగి న కొణతం భాగ్యమ్మ అనుమానాస్పద మృతి కేసును తుంగతుర్తి పోలీసులు ఛేదించారు. సహజ మరణంగా చిత్రీక రించిన ఈ ఘటన వెనుక ఆస్తి కోసం కోడలే హత్య చేసినట్లు దర్యాప్తులో తేలడంతో నిందితురాలు కొణతం మధురను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలి పారు. సూర్యాపేట డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడిం చారు. ఏప్రిల్ 28న కొణతం భాగ్యమ్మ మృతిపై ఆమె కుమార్తె ఉప్పు శోభారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుంగతుర్తి పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగ్యమ్మ పేరుపై సుమారు ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, అందులో తనకు వాటా కావాలని కుమార్తె శోభ కోర్టును ఆశ్రయించినట్లు గుర్తించారు. ఈ భూమి వివాదం కార ణంగా కుటుంబ సభ్యుల మధ్య తరచూ గొడవలు జరుగు తున్నట్లు విచారణలో తేలింది. ఏప్రిల్ 26న శోభ తన తల్లిని కలిసి భూమి వాటా విషయమై మాట్లా డి వెళ్లిన అనంతరం, మరుసటి రోజు రాత్రి భాగ్యమ్మ అదే విషయాన్ని కోడ లు మధురతో ప్రస్తావిస్తూ కనీసం రెండు ఎకరాలైనా ఇవ్వాలని చెప్పింది. దీంతో భూమి మొత్తం తనకే దక్కాలనే ఉద్దేశంతో మధుర భాగ్యమ్మను బలంగా నేలపైకి నెట్టివేసి, తిరిగి లేచి న తర్వాత మరోసారి వెనుక నుంచి తోసి మంచం పై పడేయడంతో ఆమె మృతి చెందినట్లు దర్యాప్తులో వెల్లడైం దని డీఎస్పీ తెలిపారు. ఆ తర్వాత భాగ్యమ్మ మంచం మీద నుంచి కిందపడి సహ జంగానే మరణించినట్లు బంధువు లను నమ్మించే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే అంత్య క్రియల సమయంలో మృతదే హంపై గాయాలను గమనిం చిన కుమార్తె శోభారాణి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు అసలు విషయం వెలుగులోకి వచ్చింది. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాల ఆధారంగా నిందితు రాలు కొణతం మధుర (50), తూర్పుగూడెం గ్రామానికి చెందిన ఆమెను జూలై 15న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. కేసు విచారణలో భాగంగా ఒక సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో తుంగతుర్తి సీఐ బి. ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారం బీఎల్‌ఓకు అందజేయాలి

## అంగిరేకుల నాగార్జున

**సూర్యాపేట, జూలై 16**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఓటర్లలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలోని 42వ వార్డు గణేష్‌నగర్ పార్కులో ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారంపై అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్లతో ఫారాలను నింపించి బీఎల్‌ఓలకు అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లలో అనేక సందేహాలు ఉన్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తూ ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఓటరు తమ కుటుంబ సభ్యుల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఎన్యుమరేషన్ ఫారంలో పూర్తిగా నమోదు చేసి, విధిగా బీఎల్‌ఓలకు అందజేయాలని కోరారు. 42వ వార్డులో ఓటర్లకు అవసరమైన సహాయం అందించేందుకు తాను, బీఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఫారాల నింపడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల రూపేష్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు సట్టు శంకర్, మధు, మహేష్, పరమేష్, జానీ, సైదులు, రాము, నరేష్, బీఎల్‌ఓలు నూర్జహాన్, భాగ్యలక్ష్మి, మీరా, గణేశ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీబయాటిక్స్‌కు ప్రత్యామ్నాయంగా ప్రోబయోటిక్‌పై హైదరాబాదు విశ్వవిద్యాలయం పరిశోధన

**హైదరాబాద్, జూలై 16**




యాంటీబయాటిక్స్‌కు ప్రత్యామ్నాయంగా పేగు సంబంధిత ఇన్‌ఫెక్షన్ల చికిత్సలో ఉపయోగపడే అవకా శమున్న లాక్టోబాసిల్లస్ జాన్సోనీ అనే ప్రోబ యోటిక్ బ్యాక్టీరియాను హైదరాబాద్ విశ్వవిద్యా లయం (యూఓహెచ్) పరిశోధకులు గుర్తించారు. విశ్వవిద్యాల యం బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డాక్టర్ విజయ్ మొరంపూడి నేతృత్వంలో నిర్వహించి న ఈ పరిశోధన అంత ర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన ఫ్రంటి యర్స్ ఇన్ ఇమ్యునాలజీ జర్నల్‌లో ప్రచురితమైంది. ఈ పరిశోధనలో ఎంటెరో పాథోజెనిక్ ఎషెరిషియా కోలి సిట్రోబాక్టర్ రోడెంటియం వంటి హానికర బ్యాక్టీరియా పెరుగుదలను, అవి ఏర్పరచే బయోఫిల్మ్‌ను సమర్థంగా అడ్డుకుంటుందని గుర్తించారు. ఇది యాంటీమైక్రోబియల్ సమ్మేళనాలను ఉత్పత్తి చేయడం, పోషకాల కోసం హానికర పోటీ పడడం, పేగుల్లో ప్రయోజనకరమైన బ్యాక్టీరియా స్థిరపడేలా చేయడం ద్వారా ఈ ప్రభావాన్ని చూపుతుందని పరిశోధ కులు వెల్లడించారు. ప్రత్యేకించి చిన్నపిల్లలు, వృద్ధులు వంటి సున్నిత వర్గాల్లో యాంటీబయాటిక్స్‌పై ఆధారప డటాన్ని తగ్గించేందుకు ఈ ప్రోబయోటిక్ సమర్థవంతమైన చికిత్సా మార్గంగా ఉ పయోగపడే అవకా శాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ పరిశోధనలో సాయి మాధురి వాసంసెట్టి, యశస్వి ఖాదర్‌బాద్, నోవెలై న్ శర్మ, హరి నాగ పాపారావు ఆథం, పవన్ కుమార్ పొందుగల, వెంకట రమణ చింతలపాటి, డాక్టర్ విజయ్ మొరంపూడి పాల్గొన్నారు. డాక్టర్ విజయ్ మొరంపూడి ప్రయోగశాల నుంచి వెలువడిన తొలి అంతర్జాతీయ పరిశోధన ప్రచురణ ఇదేనని, ఈ పరిశోధనకు హైదరా బాద్ విశ్వవిద్యాలయం ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్ ఆర్థిక సహకారం అందించినట్లు వెల్లడించారు.

# గోల్కొండ బోనాలు వైభవంగా ప్రారంభం

**హైదరాబాద్, జూలై 16**

చారిత్రాత్మక గోల్కొండ కోటలో గురువారం ఆషాఢ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమ య్యాయి. కోటపై ఉన్న శ్రీ జగదాంబిక అమ్మవారి ఆల యంలో తొలి బోనం సమర్పించడంతో నెల రోజుల పాటు కొనసాగే ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. లంగర్ హౌజ్ క్రాస్ రోడ్స్ వద్ద నిర్వహించిన గోల్కొండ శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవంలో అట వీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఆమెకు ఆలయ అర్చకులు వేదమంత్రో చ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం తొలి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. డప్పుల వాయిద్యాలు, పోతు రాజుల విన్యాసాలు, శివస త్తుల ఆధ్యాత్మిక నృత్యాలు, జానపద కళాకారుల సాంస్కృ తిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందిం చిన ఆషాఢ బోనాల పుస్తకాన్ని మంత్రులు ఆవిష్కరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున జగదాంబిక ఆలయ కమిటీకి రూ.11 లక్షల చెక్కును అందజేశారు. తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన కొండా సురేఖ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ పండుగను ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహిస్తోంద న్నారు. డప్పుల మోతలు, పోతురాజుల విన్యాసాలు, శివస త్తుల సేవలు, జానపద కళాకారుల ప్రదర్శనలతో హైదరా బాద్ పండుగ వాతావరణంలో మునిగిపోయింద న్నారు.

# తెలంగాణలో ప్రధాన్ మంత్రి పంట బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలి

## బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, జూలై 16**

తెలంగాణలో ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వరుస బడ్జెట్లలో నిధులు కేటాయించడం తప్ప పథకాన్ని అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో అస్థిర వర్షపాతం, వరదలు, తెగుళ్ల దాడులు, పంట నష్టాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంట బీమా పథకం రైతులకు ఆర్థిక రక్షణ కల్పిస్తోందని, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ పథకం విజయవంతంగా అమలవు తోందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం ఒకే ఏడాది అమలు చేసిందని, అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన 'రైతు డిక్లరేషన్'తో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు చెల్లించాల్సిన ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పీఎంఎఫ్‌బీవైని అమలు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.3,000 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటి వరకు పథకాన్ని అమలు చేయలేదని విమర్శించారు. రైతుల ప్రయోజనా లను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, రాజకీయ కారణాలతోనే కేంద్ర పంట బీమా పథకాన్ని అమలు చేయడం లేదని పాయల్ శంకర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని పీఎంఎఫ్‌బీవైని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని బీజేపీ బలంగా ప్రస్తావిస్తుందని హెచ్చరించారు.

# బీడీఎల్‌కు 57 ఏళ్లు.. ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**హైదరాబాద్, జూలై 16**

భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం సంస్థకు చెందిన అన్ని యూనిట్లు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ వాగెర్వాల్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సీనియర్ అధికా రులు, ఉద్యోగులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్యోగు లను ఉద్దేశించి మాట్లాడిన సీఎండీ శైలేష్ వాగెర్వాల్ బీడీఎల్ కుటుంబ సభ్యు లందరికీ 57వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి సహకరించిన ప్రస్తుత, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, రక్షణ మంత్రిత్వ శాఖ అధికారులు, సీఐఎస్ఎఫ్, వినియో గదారులు, వ్యాపార భాగస్వాములు, ఇతర భాగస్వాములందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దేశ సాయుధ దళాల పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు వినియోగదారుల సంతృప్తి, నాణ్యత, సమయపాలన, ఆవిష్కరణలు, జట్టుగా పనిచేసే తత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అలాగే 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో బీడీఎల్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. భవిష్యత్తులో బీడీఎల్‌ను ప్రపంచ స్థాయి రక్షణ తయారీ సంస్థగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్న ఆయన, వినియోగదారులకు ప్రాధాన్యం, నాణ్యతలో రాజీ లేకపోవడం, సకాలంలో ఉత్పత్తుల సరఫరా, సాంకేతిక ఆవిష్కరణలు, పారదర్శకత, జట్టు స్ఫూర్తితో ముందుకు సాగుతామని తెలిపారు. 'ఆత్మనిర్భర్ భారత్' సాధనలో బీడీఎల్ కీలక భాగస్వామిగా కొనసాగుతుందని, ఉద్యోగుల సాధికారత, నిరంతర శిక్షణ, డిజిటల్ రూపాంతరం, సాంకేతిక నైపుణ్యం, భద్రత, సుస్థిర అభివృద్ధి, సాయుధ దళాలు, డీఆర్‌డీఓ, పరిశ్రమలు, విద్యాసం స్థలతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఉల్లి ధరలతో సామాన్యులకు భారమే



**న్యూఢిల్లీ, జులై 16 :**
మార్కెట్‌లో ఉల్లిపాయల ధరలు ఒక్కసారిగా పెరగడంతో సామాన్యులపై అదనపు భారం పడుతోంది. కొద్ది నెలల క్రితం తక్కువ ధరకే లభించిన ఉల్లిపాయలు ప్రస్తుతం గణనీయంగా ఖరీదవడంతో కుటుంబాల నెలవారీ వంటగది వ్యయం పెరిగింది. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తున్నప్పటికీ, వినియోగదారులు మాత్రం అధిక ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మే నెలలో క్వింటా ఉల్లి ధర రూ.1,500లోపే ఉండగా, ప్రస్తుతం అది రూ.3,000 నుంచి రూ.3,300 వరకు చేరింది. ప్రభుత్వం కనీస మద్దతు ధరను క్వింటాకు రూ.2,125కు పెంచడం, మార్కెట్‌కు సరుకు రాక తగ్గడం, డిమాండ్ పెరగడం వంటి కారణాలతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. టోకు మార్కెట్‌లో ధరలు పెరగడంతో చిల్లర మార్కెట్‌పైనా అదే ప్రభావం కనిపిస్తోంది. ప్రస్తుతం చిల్లర మార్కెట్‌లో కిలో ఉల్లిపాయ ధర రూ.35 నుంచి రూ.40 వరకు పలుకుతోంది. నెల రోజుల క్రితం రూ.100కు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు లభించిన ఉల్లిపాయలు, ఇప్పుడు అదే మొత్తానికి రెండున్నర కిలోలకే పరిమితమయ్యాయి. నిత్యావసర కూరగాయల్లో ప్రధానమైన ఉల్లి ధరలు పెరగడంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రానున్న రోజుల్లో సరఫరా పెరిగితే ధరలు కొంత తగ్గే అవకాశం ఉందని, లేకపోతే ఇదే పరిస్థితి కొనసాగవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## బ్యాంకు ఖాతా లేకున్నా క్రెడిట్ కార్డు పనిచేస్తుందా?



**హైదరాబాద్, జులై 6 :**
ఆర్థిక అవసరాల కోసం చాలామంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తుంటారు. అయితే నిర్వహణ రుసుములు, ఇతర ఛార్జీలు లేదా వ్యక్తిగత కారణాలతో కొన్ని ఖాతాలను మూసివేయాలని నిర్ణయించుకునే సందర్భాలు వస్తుంటాయి. అలాంటి సమయంలో బ్యాంకు ఖాతా మూసివేస్తే అదే బ్యాంకుకు చెందిన క్రెడిట్ కార్డు కూడా రద్దవుతుందా? బ్యాంకు ఖాతా లేకుండానే క్రెడిట్ కార్డును ఉపయోగించవచ్చా? అనే సందేహాలు చాలా మందిలో ఉంటాయి. వాస్తవానికి బ్యాంకు ఖాతా, క్రెడిట్ కార్డు రెండూ వేర్వేరు ఆర్థిక సేవలు. చాలా మంది ఇవి ఒక దానితో ఒకటి నేరుగా అనుసంధానమై ఉంటాయని భావించినప్పటికీ, బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం అవి పూర్తిగా భిన్నమైనవి. చాలా బ్యాంకులు క్రెడిట్ కార్డును మంజూరు చేయడానికి లేదా కొనసాగించడానికి అదే బ్యాంకులో పొదుపు ఖాతా లేదా చరువు ఖాతా ఉండాలని తప్పనిసరి చేయవు. అందువల్ల బ్యాంకు ఖాతాను మూసివేసినా, క్రెడిట్ కార్డు సాధారణంగానే కొనసాగుతుంది. క్రెడిట్ కార్డు మంజూరు చేసే సమయంలో బ్యాంకులు ప్రధానంగా వినియోగదారుడి నెలవారీ ఆదాయం, అప్పులు చెల్లించిన చరిత్ర, రుణ విశ్వసనీయతను పరిశీలిస్తాయి. గతంలో తీసుకున్న రుణాలను లేదా క్రెడిట్ కార్డు బిల్లులను సకాలంలో చెల్లించి ఉంటే మంచి క్రెడిట్ చరిత్ర ఏర్పడుతుంది. అలాంటి వారికి బ్యాంకు ఖాతా లేకపోయినా క్రెడిట్ కార్డు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. బ్యాంకు ఖాతా లేకుండా క్రెడిట్ కార్డు వినియోగించడం సాధ్యమైనప్పటికీ, ప్రతి నెలా బిల్లులు చెల్లించే విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. సాధారణంగా నెట్ బ్యాంకింగ్, యూపీఐ, స్వయంచాలక నగదు మినహాయింపు వంటి సౌకర్యాల ద్వారా బిల్లులు సులభంగా చెల్లించవచ్చు. కానీ బ్యాంకు ఖాతా లేకపోతే చెక్కులు, నగదు చెల్లింపులు లేదా ఇతర సంప్రదాయ విధానాలపై ఆధారపడాల్సి వస్తుంది.




# డీజిల్, విమాన ఇంధన ఎగుమతులపై పన్ను పెంపు

**అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డీజిల్, విమాన ఇంధన ఎగుమతులపై విధించే ప్రత్యేక పన్నులను పెంచింది. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు పెరగడం, ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో దేశీయ ఇంధన లభ్యతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర వర్గాలు వెల్లడించాయి.**

**న్యూఢిల్లీ, జులై 16 :**
ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, జులై ద్వితీయార్థం నుంచి డీజిల్ ఎగుమతులపై విధించే పన్నును లీటరుకు రూ.8.50 నుంచి రూ.15.50కు పెంచారు. అదే విధంగా విమానాల్లో వినియోగించే జెట్ ఇంధనంపై పన్నును లీటరుకు రూ.7.50 నుంచి రూ.14.50కు పెంచారు. అయితే పెట్రోల్ ఎగుమతులపై విధించే పన్నును మాత్రం లీటరుకు రూ.4 నుంచి రూ.2.50కు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు ధరలు, శుద్ధి చేసిన ఇంధన ఉత్పత్తుల సగటు ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించి, వాటి ఆధారంగా ఈ పన్నులను కేంద్ర ప్రభుత్వం సవరిస్తుంది. ఈ విధానం ద్వారా దేశీయ మార్కెట్‌లో ఇంధన కొరత తలెత్తకుండా చూడటంతో పాటు, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఎగుమతి విధానాలను సర్దుబాటు చేసే అవకాశం ప్రభుత్వానికి లభిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రాల్లో ఒకటిగా నిలిచిన భారత్, తన ముడి చమురు అవసరాల్లో ఎక్కువ భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నప్పటికీ, శుద్ధి చేసిన డీజిల్, విమాన ఇంధనం, ఇతర పెట్రోలియం ఉత్పత్తులను అనేక దేశాలకు ఎగుమతి చేస్తోంది. తాజా నిర్ణయం వల్ల దేశీయ ఇంధన భద్రతకు మరింత బలం చేకూరుతుందని, అంతర్జాతీయ మార్కెట్‌లో ఏర్పడుతున్న మార్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



దేశీయ బులియన్ మార్కెట్‌లో సోమవారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.110, 22 క్యారెట్ల బంగారంపై రూ.100, 18 క్యారెట్ల బంగారంపై రూ.80 తగ్గాయి. ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,620, 22 క్యారెట్ల బంగారం రూ.1,34,400, 18 క్యారెట్ల బంగారం రూ.1,09,970 వద్ద నమోదైంది.

# బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి..

**హైదరాబాద్, జులై 16 :**
దేశీయ మార్కెట్లో బంగారం ధరలు గురువారం స్వల్పంగా తగ్గాయి. బుధవారం పెరిగిన పసిడి ధరలు ఈరోజు కొంత మేర దిగివచ్చాయి. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,43,290గా నమోదైంది. నిన్నటితో పోలిస్తే రూ.280 తగ్గింది. అలాగే 22 క్యారెట్ల పది గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,31,350గా ఉండగా, అది కూడా రూ.250 మేర తగ్గింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ నగరాల్లో బంగారం ధరలు దాదాపు ఒకే స్థాయిలో నమోదయ్యాయి. ఈ నగరాల్లో 18 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,07,470గా ఉంది. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో మాత్రం స్వల్ప వ్యత్యాసం కనిపించింది. చెన్నైలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,43,460గా ఉండగా, న్యూఢిల్లీలో రూ.1,43,440గా నమోదైంది. అహ్మదాబాద్‌లో రూ.1,43,340, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళలో రూ.1,43,290గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న మార్పులు, రూపాయి మారకం విలువ, పసిడిపై ఉన్న డిమాండ్ వంటి అంశాల ప్రభావంతో బంగారం ధరల్లో ప్రతిరోజూ స్వల్ప హెచ్చుతగ్గులు చోటుచేసుకుంటున్నాయని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# చమురు సరఫరాపై యుద్ధ ప్రభావం

**న్యూఢిల్లీ, జులై 16 :**
పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సాయుధ ఘర్షణలు ప్రపంచ చమురు సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా భారతదేశ ఇంధన భద్రతకు సవాళ్లు ఎదురవుతుండటంతో చమురు దిగుమతుల కోసం ప్రత్యామ్నాయ మార్గాలపై భారతీయ సంస్థలు దృష్టి సారిస్తున్నాయి. సాంప్రదాయంగా వినియోగించే హోర్ముజ్ జలసంధి మార్గంలో భద్రతా సమస్యలు తలెత్తడంతో ఒమన్ గల్ఫ్ పరిసరాల్లోని ప్రత్యామ్నాయ ఓడరేవులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ఫుజైరా, ఖోర్ ఫక్కాన్ ఓడరేవులు ప్రస్తుతం భారత చమురు దిగుమతులకు కీలక కేంద్రాలుగా మారాయి. వాణిజ్య నౌకలపై దాడుల ముప్పు పెరగడంతో ఈ మార్గాల ద్వారా సరఫరాలు కొనసాగించేందుకు చమురు సంస్థలు చర్యలు చేపట్టాయి. అలాగే హబ్షాన్--ఫుజైరా చమురు పైప్‌లైన్‌ను కూడా ప్రత్యామ్నాయ రవాణా మార్గంగా వినియోగిస్తున్నట్లు ఇంధన రంగ నిపుణులు తెలిపారు. అయితే ఈ ప్రత్యామ్నాయ మార్గాలపైనా ముప్పు పొంచి ఉందనే హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ రేవులు, సరఫరా మార్గాలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించినట్లు అంతర్జాతీయ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుండటంతో ప్రపంచ చమురు రవాణాపై అనిశ్చితి నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారతదేశం ఇంధన సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రత్యామ్నాయ దిగుమతి మార్గాలు, నిల్వ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు వేగవంతం చేస్తున్నట్లు సమాచారం.





### భక్తిశ్రద్ధల నడుమ సంగారెడ్డిలో

# జగన్నాథ రథయాత్ర ప్రారంభించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 16,**

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర--2026 భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. సంగారెడ్డి కొత్త బస్టాండ్ నుంచి ప్రారంభమైన రథయాత్ర పట్టణ ప్రధాన వీధుల గుండా పీఎస్ఆర్ గార్డెన్ వరకు సాగగా, వేలాది మంది భక్తులు పాల్గొని హరినామ సంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. రథం వెంట సాగిన భజనలు, సంకీర్తనలు, ఆధ్యాత్మిక నృత్యాలు, మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో ప్రదర్శించిన కోలాటాలు యాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి వీక్షకులను ఆకట్టుకున్నాయి. యాత్ర మార్గమంతా భక్తులు "జగన్నాథ్ కీ జై" నినాదాలతో స్వామి వారి నామస్మరణ చేస్తూ భక్తి పారవశ్యంలో పాల్గొన్నారు. భక్తులకు ఇస్కాన్ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా సంగారెడ్డిలో జగన్నాథ రథయాత్రను నిరంతరాయంగా నిర్వహిస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను జగ్గారెడ్డి అభినందించారు.

# ప్రకృతి, ఆరోగ్యం, డిజిటల్ విద్యకు ప్రాధాన్యం

**సంగారెడ్డి ప్రతినిధి, జూలై 16,**

సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రకృతి, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ విద్య ప్రాధాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రకృతివనం ప్రసా ద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రకృతి ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యతపై అవగాహన కల్పిం చారు. ప్రకృతికి చేరువగా ఉండడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పర్యావరణ సమతు ల్యత కాపాడబడుతుందని వివరించారు. అనంతరం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు ఐదు కంప్యూటర్లను అందజేయగా, హరితహారం కార్యక్రమం లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

# ఎల్‌నినో ప్రభావం: ఆయిల్‌పామ్ తోటల్లో ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటించాలి



### వర్షాభావ పరిస్థితుల్లో తేమ సంరక్షణ, అదనపు నీటిపారుదలతోనే దిగుబడుల రక్షణ: ఉద్యాన శాఖ

**సూర్యాపేట, జూలై 16**

ఈ ఏడాది సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆయిల్‌పామ్ తోటల్లో ప్రత్యేక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మొక్కల ఆరోగ్యం, దిగుబడులను కాపాడుకోవచ్చని జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక అధికారి ముత్తినేని మహేష్ తెలిపారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ప్రకటనలో రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితుల్లో భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు పగటిపూట సాపేక్ష ఆర్ద్రత తగ్గి వాతావరణంలో తేమ కొరత ఏర్పడుతుందని తెలిపారు. దీని ప్రభావంతో గెలలు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం, మగ పుష్పగుచ్ఛాలు అధికంగా రావడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. మూడేళ్లలోపు వయస్సు ఉన్న ఆయిల్‌పామ్ మొక్కల వేర్లు పైభాగంలోని మట్టిలోనే ఎక్కువగా ఉండటంతో, పై మట్టి పొర ఎండిపోతే అవి తీవ్రంగా ప్రభావితమవుతాయని పేర్కొన్నారు. పొడి వాతావరణం ఎక్కువకాలం కొనసాగి అదనపు నీటిపారుదల అందించకపోతే మొక్కల



మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులకు ఉద్యాన శాఖ సూచనలు

**రక్షణాత్మక నీటిపారుదల:**

సూక్ష్మ సేద్య పద్ధతుల ద్వారా క్రమం తప్పకుండా నీటిపారుదల నిర్వహించి, మొక్కలు దీర్ఘకాలిక తేమ ఒత్తిడికి గురికాకుండా చూడాలి.

మొక్కల మొదళ్ల చుట్టూ కత్తిరించిన ఆకులు లేదా ఇతర సేంద్రీయ పదార్థాలను పరచడం ద్వారా నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉంటుంది. దీంతో సూక్ష్మ వాతావరణం చల్లబడటంతో పాటు నీటి ఆవిరి కావడం తగ్గుతుంది.

**అదనపు పొటాషియం వినియోగం:**

అధిక ఉష్ణోగ్రతల సమయంలో తగినంత నీరు లేకుండా అధిక ఎరువులు వేయకూడదు. నీటి ఒత్తిడిని తట్టుకునేందుకు ప్రతి చెట్టుకు సాధారణ మోతాదుతో పాటు అదనంగా 0.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (మ్యూ) వేయాలని సూచించారు.

**పరాగసంపర్క వీవిల్స్ సంరక్షణ:**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా పరాగసంపర్కం చేసే వీవిల్స్ సంఖ్య తగ్గే అవకాశం ఉందని తెలిపారు. దీని వల్ల పరాగసంపర్కం సరిగా జరగక గెలలు విచ్ఛిన్నం కావడం, దిగుబడి తగ్గే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్తగా ఏర్పాటు చేసిన, ఒంటరి తోటల్లో ఈ సమస్య ఎక్కువగా ఉండే అవకాశముందని చెప్పారు. వీవిల్స్ మనుగడకు అనుకూల వాతావరణం కల్పించేందుకు బిందు సేద్య వ్యవస్థలో అవసరమైన చోట అవుట్‌లెట్లు తెరిచి ఉంచి తోటలో తేమను పెంచాలని, అలాగే వేడి ఒత్తిడిని తగ్గించేందుకు కోకో, వక్క వంటి అంతర పంటలను సాగు చేయాలని ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సూచించారు.



# తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన మహేందర్ జైన్

**హైదరాబాద్,**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు మహేందర్ జైన్, కర్వాన్ నియోజకవర్గ ఇంచార్జి ౨౨= మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూలై 5న భువనగిరి జిల్లాలో నిర్వహించిన రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నను అభినందించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా బీసీల హక్కులు, సంక్షేమం కోసం ఆయన చేస్తున్న పోరాటానికి గుర్తింపుగా బీసీ సంక్షేమ కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహేందర్ జైన్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదరణను మరింతగా పొందుతోందని అన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల రాజ్యాధికార సాధనే పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదెలు యాదవ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, దీక్షా చైర్మన్ సంపత్ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో పలువురు నాయకులు టీఆర్పీలో చేరిక**

**హైదరాబాద్, మనదీపం జూలై 16**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)కి రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వం, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బంగ్లగూడ ఆర్జీ కాలనీకి చెందిన పలువురు నాయకులు గురువారం టీఆర్పీలో చేరారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో సామాజిక న్యాయం సాధించడంతో పాటు బీసీలకు రాజ్యాధికారం కల్పించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా టీఆర్పీ వేగంగా ఎదుగుతోందని, ప్రజల ఆశయాల సాధన కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. బాలకృష్ణ, పోతారం శివకుమార్, పోతారం నవీన్ కుమార్, డి. శివ, సీహెచ్. శివాజీ, దర్శనపు ప్రభాకర్ తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యువజన అధ్యక్షుడు సింగం అరుణ్ పటేల్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, మురళి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంఘం డైరీ ఆధ్వర్యంలో పశువుల క్యాంపు

**చిలుకూరు జూలై 15**

చిలుకూరు మండల కేంద్రంలో సంఘం డైరీ ఆధ్వర్యం లో పశువుల క్యాంపు నిర్వహించడం జరిగింది. చిలుకూరు పశు వైద్యాధికారి వీరారెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం డైరీ తెలంగాణ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ రైతులు గేదెలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సంఘం వారు తక్కువ ధరకే పాలసీ ఇస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు వినియోగిం చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 గేదెలకు పరీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ సంఘం మేనేజర్ వరప్రసాద్ సూపర్వైజర్ రమేష్ చిలుకూరు పాల సేకరణ కేంద్రం నిర్వాహకులు పొందూరు రమేష్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# సైదాబాద్ పాఠశాల ఘటనపై విచారణజరిపి

### కఠిన చర్యలు తీసుకోవాలి: బీజేపీ

**హైదరాబాద్, జూలై 16**

హైదరాబాద్ సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్‌లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు. గురువారం విడుద ల చేసిన ప్రకటనలో ఆయన మాట్లా డుతూ, హైదరాబాద్ పాతబస్తీ లో "ఎడ్యుకేషన్ జిహాద్" అనే కొత్త ధోరణి కనిపిస్తోందని ఆరోపించారు. సైదా బాద్ లోని సక్సెస్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థినిని కల్మా చదవాలని, అలాగే కల్మా, సూరా అల్-ఫాతిహాలను రాసుకొని రావాలని హోంవర్క్ ఇచ్చిన ట్లు ఆరోపించారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయ కత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ "ఓటు బ్యాంకు రాజకీయాలు", ముస్లింల ప్రసన్నత కోసం అనుసరి స్తున్న విధానాలే కారణమని విమర్శిం చారు. తన కుమార్తెకు ఇచ్చిన హోంవ ర్క్‌ను గమనించి పాఠశాల యాజమా న్యాన్ని ప్రశ్నించిన విద్యార్థిని తల్లిని ఆయన అభినందించారు. కేవలం ఒక ఉ పాధ్యాయురాలిని తొలగించడం సరిపో దని, పాఠశాల యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర మతాలకు చెందిన ప్రార్థనలు విద్యార్థులతో బలవంతంగా చెప్పించ డం అంగీకారయోగ్యం కాదన్నారు. కొన్ని విద్యాసంస్థల్లో హిందూ విద్యార్థులు తిలకం, బొట్టు ధరించకుం డా నిరుత్సాహపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలు రాజ్యాం గం కల్పించిన మత స్వేచ్ఛను గౌరవిస్తూ విద్యాబో ధనకే పరిమితం కావాలని సూచించా రు. ఈ ఘటనపై నిష్పక్ష పాతంగా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రేపు వర్చువల్‌గా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించనున్న ప్రధాని

**హైదరాబాద్, జూలై 16**

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన హైదరాబాద్ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. హర్యానా, చండీగఢ్, పంజాబ్ పర్యటనలో భాగంగా సుమారు రూ.25 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. ఈ సందర్భంగా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రారం భోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశం లోని 20 రాష్ట్రాల్లో మొత్తం 75 రైల్వే స్టేష న్లను సుమారు రూ.1,570 కోట్ల వ్యయంతో ఆధునికీకరించారు. తెలంగాణ లో హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను రూ.26 కోట్లతో పున ర్నిర్మించారు. ఆధునిక శిల్పకళ, విమానా శ్రయ తరహా ప్రయాణికుల సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతిక వసతుల తో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ముఖ్యం గా హైదరాబాద్ ఐటీ కారిడార్‌కు ప్రయాణిం చే వారికి మెరుగైన సేవలు అందేలా రూపక ల్పన చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలో పునరాభివృద్ధికి ఎంపికై న 40 రైల్వే స్టేషన్లలో ఇది ఒకటి. అదే కార్య క్రమంలో జింద్--సోనిపట్ మధ్య దేశంలో నే తొలి హైడ్రోజన్ ఇంధ నంతో నడిచే ప్రయాణి కుల రైలును కూడా ప్రధాని జెండా ఊపి ప్రారంభిం చనున్నారు. స్వదేశీ సాంకే తికతతో రూపొం దించిన ఈ 10 బోగీల రైలు 3,200 హెచ్‌పీ శక్తి గల ప్రొపల్షన్ వ్యవస్థతో పని చేస్తుందని, పర్యా వరణహి త రవాణా దిశగా భారతీయ రైల్వే లో ఇది కీలక ముంద డుగుగా భావిస్తు న్నారు.

# 'మహాప్రభు జగన్నాథ్'పై నేడు సుప్రీంకోర్టు విచారణ




**టాలీవుడ్ నటుడు నాగార్జున కెరీర్‌లో ప్రతిష్టాత్మకంగా రూపొందనున్న 100వ చిత్రం 'కింగ్100'పై సినీ వర్గాల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఇటీవల 'లెనిన్' ప్రీ-రిలీజ్ వేడుకలో పాల్గొన్న నాగార్జున, ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక వివరాలను జులై 10 తర్వాత వెల్లడిస్తానని ప్రకటించడంతో అభిమానుల దృష్టి ఈ ప్రాజెక్ట్‌పై నిలిచింది. ఈ నేపథ్యంలో చిత్రానికి సంబంధించి పలు వార్తలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.**

యానిమేషన్ చిత్రం 'మహాప్రభు జగన్నాథ్' విడుదలపై ఒడిశా ఉన్నత న్యాయస్థానం విధించిన తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టనుంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మాల్యా బాగ్చీ, వీ. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం వెల్లడించింది. చిత్ర విడుదల అత్యవసర అంశమని పేర్కొంటూ వెంటనే విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ కోర్టును కోరారు. జగన్నాథుడి పాత్రను చిత్రంలో చూపించిన విధానంపై న్యాయపరమైన పరిశీలన అవసరమని అభిప్రాయపడిన ఒడిశా ఉన్నత న్యాయస్థానం విడుదలపై తాత్కాలిక నిలుపుదల విధించింది. మహేశ్‌కుమార్ సాహూ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతో పాటు పూరి ఆలయానికి చెందిన పలువురు ఆచార్యులు కూడా ఈ చిత్రంపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. చిత్రంలో జగన్నాథుడి బాల్యం, సంభాషణలు, సాహసాలు, యుద్ధ ఘట్టాలను చిత్రీకరించిన తీరు స్కంద పురాణం, బ్రహ్మ పురాణం, సనాతన ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా ఉందని పిటిషనర్ల తరఫున కోర్టుకు వివరించారు. అలాగే చిత్రానికి ఇచ్చిన ప్రదర్శన ధ్రువీకరణను రద్దు చేయాలని, రాష్ట్రంలో ప్రదర్శన నిలిపివేయాలని కూడా వారు కోరారు.




## డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు ఫౌజీ

**హైదరాబాద్, జులై 16**

**పాన్ ఇండియా కథానాయకుడు ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' చిత్ర విడుదల తేదీని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. విడుదల తేదీ ప్రకటనతో పాటు చిత్రబృందం కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. అందులో ప్రభాస్ కొత్త రూపంలో కనిపించగా, అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పోస్టర్ విడుదలైన కొద్దిసేపటికే సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. భారీ వ్యయంతో రూపొందుతున్న ఈ కాలానుగుణ యాక్షన్ కథాచిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం విడుదల తర్వాత వసూళ్ల పరంగా కొత్త మైలురాళ్లు నెలకొల్పుతుందనే ఆశాభావాన్ని సినీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.**

## తొలి చిత్రంపై ఆశాభావం వ్యక్తం చేసిన రుత్విక్



**హైదరాబాద్, జులై 16**

ఈ నెల 17న విడుదల కానున్న 'రాజా ది రాజా' చిత్రంతో కథానాయకుడిగా ప్రేక్షకుల ముందుకు వస్తున్న రుత్విక్ తన తొలి చిత్రంపై ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి ఉండేదని, ఎన్నో సంవత్సరాలుగా తొలి సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. ఇప్పుడు తన కల నెరవేరబోతుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నటనలో మెరుగైన శిక్షణ కోసం విదేశాల్లో అభ్యసించానని, పలు స్వల్ప చిత్రాల్లో నటించిన అనుభవం ఈ చిత్రానికి ఉపయోగపడిందని చెప్పారు. ఈ సినిమాలో రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపిస్తానని, ప్రతి పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు. వైవిధ్యమైన పాత్రలు పోషించిన ప్రముఖ నటుల నుంచి స్ఫూర్తి పొంది ఈ చిత్రంలో నటించానని రుత్విక్ తెలిపారు. కథలో ప్రేక్షకులను ఆకట్టుకునే బలమైన అంశం ఉందని, దాన్ని తెరపైనే చూడాలని అన్నారు. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను అలరించే వినోదాత్మక అంశాలతో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో సముచిత స్థానం కల్పించామని చెప్పారు. కొత్తవారితో రూపొందిన చిత్రమైనప్పటికీ ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేశారని, ప్రేక్షకులు చిత్రాన్ని ఆదరిస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు.



## 'ఆపరేషన్ అరుణారెడ్డి'పై పోసాని ధీమా

**హైదరాబాద్, జులై 16**

పోసాని కృష్ణమురళి ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ నిర్మాణం, దర్శకత్వంలో తెరకెక్కించిన 'ఆపరేషన్ అరుణారెడ్డి' చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన విడుదలకు ముందరి కార్యక్రమంలో పోసాని మాట్లాడుతూ ఈ చిత్రం తన సినీ జీవితంలో అత్యుత్తమ కథనంతో రూపొందిన చిత్రమని అన్నారు. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు కథ ఏ మలుపు తిరుగుతుందో ప్రేక్షకులు ఊహించలేరని, ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా సాగుతుందని తెలిపారు. కుటుంబ సమేతంగా చూసే విధంగా ఎక్కడా అసభ్యతకు తావు లేకుండా చిత్రాన్ని తెరకెక్కించామని చెప్పారు.

## ప్రభాస్ వంటకారుడినే దొంగిలిస్తా పూజా హెగ్డే

**హైదరాబాద్, జులై 16**

పాన్ ఇండియా కథానాయకుడు ప్రభాస్‌పై కథానాయిక పూజా హెగ్డే చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో, సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, ప్రభాస్‌తో కలిసి నటించిన 'రాధే శ్యామ్' చిత్రం చిత్రీకరణ సమయంలో జరిగిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ప్రభాస్ ఆతిథ్యం, ఆయన పంపించిన వంటకాల గురించి చెప్పిన మాటలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. 'రాధే శ్యామ్' చిత్రీకరణ సమయంలో ప్రభాస్ తరచూ చిత్రబృందం కోసం ఇంటి నుంచి రకరకాల వంటకాలు పంపించేవారని పూజా హెగ్డే తెలిపారు. ఆ భోజనాల రుచి ఇప్పటికీ తనకు గుర్తుందని, ప్రభాస్ లాంటి ఆతిథ్యమిచ్చే వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని ప్రశంసించారు. తనకు ఆయన నుంచి తీసుకోవడానికి ఇంకేమీ లేదని, ఒకవేళ అవకాశం వస్తే మాత్రం ప్రభాస్ వద్ద ఉన్న వంటకారుడినే దొంగిలిస్తానని సరదాగా వ్యాఖ్యానించారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం అభిమానుల మధ్య వైరల్‌గా మారాయి. ప్రభాస్ వ్యక్తిత్వంలో ఉన్న సరళత, ఆతిథ్య గుణం గురించి ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు ప్రశంసించిన విషయం తెలిసిందే. ఆయనతో కలిసి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా ప్రభాస్ పంపించే భోజనం, చూపించే ఆప్యాయత గురించి అనేక సందర్భాల్లో ప్రస్తావించారు. ఇప్పుడు పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు కూడా అదే విషయాన్ని మరోసారి గుర్తు చేశాయి.



## రజనీకాంత్ చిత్రంలో రుక్మిణికి అవకాశం



**కన్నడ నటి రుక్మిణి వసంత్‌కు వరుసగా భారీ చిత్రాల్లో అవకాశాలు దక్కుతున్నాయి. ఇప్పటికే యశ్ నటిస్తున్న 'టాక్సిక్', ఎన్టీఆర్ నటిస్తున్న లి'డ్రాగన్' చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్న ఆమెకు తాజాగా రజనీకాంత్ కథానాయకుడిగా రూపొందనున్న 'ధర్మన్ -- ది డెడ్లీ డాక్టర్' చిత్రంలోనూ కీలక పాత్ర లభించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో రుక్మిణి పాత్ర కథలో ఎంతో ప్రాధాన్యంతో సాగుతుందని సమాచారం. సిమ్రాన్ కథానాయికగా నటిస్తుండగా, రాశీ ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కించనుండగా, త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలను ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేపట్టగా, సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ సమకూరుస్తున్నారు. వరుసగా ప్రతిష్ఠాత్మక చిత్రాల్లో అవకాశాలు దక్కించుకుంటున్న రుక్మిణి వసంత్ ప్రస్తుతం దక్షిణ భారత చిత్రసీమలో అత్యంత బిజీ కథానాయికలలో ఒకరిగా నిలుస్తున్నారు.**

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467